

నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

## అనారోగ్యంతో వంగాల స్వామి గౌడ్ మృతి

- **నివాళులర్పించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల, జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

నల్లగొండ, అక్టోబర్ 25 : వ్యాపార వేత్త, బీజేపీ నాయకుడు వంగాల స్వామిగౌడ్ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున హైదారాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. స్వామిగౌడ్ పార్థీవ దేహాన్ని నల్లగొండ రాఘవేంద్ర కాలనీలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం కొద్ది సేపు ఉంచారు. అనంతరం ఆయన స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నెమలికాల్వ గ్రామానికి తీసుకెల్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. నెమిలికాల్వకు చెందిన స్వామిగౌడ్ 1974లో బీఏ పూర్తి చేసి వ్యాపారం ప్రారంభిం చారు. 1988లో కాంగ్రెస్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 2001 నుంచి 2004 వరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచే శారు. ఆ తర్వాత టీడీపీలో చేరి మిర్యాలగూడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేసి ఓటమి పాల య్యారు. 2010 నుంచి 14 వరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన ఆయన 2014లో హుజూ ర్‌నగర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో బీజేపీలో చేరి అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆ ర్‌ఎస్ నాయకుడు చెర్కు సుధాకర్ నల్లగొండలోని స్వామిగౌడ్ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ నెమలికాల్వ గ్రామానికి వెళ్లి స్వామిగౌడ్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, బీఆర్ ఎస్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, సుంకరి మల్లేశ్‌గౌడ్, ఆలకుంట్ల మోహన్‌బాబు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

- **ఎమ్మెల్సీ అల్లుగబెల్లి నర్సిరెడ్డి**



చర్చావేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

రామగిరి, అక్టోబర్ 25 : ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి తరగతిలో 15 మంది విద్యార్థుల సంఖ్య ఉండాల్సి అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుగబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నల్లగొండలోని జిల్లా కేంద్ర గ్రంథాల యంలో బుధవారం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలు– గమనం– గమ్యం అంశంపై నిర్వహించిన చర్చావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1134 ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వ ఆధీ నంలో కొనసాగుతున్నాయని వెల్లడించారు. పీఎ స్‌లో ప్రీప్రైమరీ తరగతులను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక గదితో పాటు టీచర్ అదనంగా ఇవ్వాల న్నారు. సమావేశంలో ఎంఈఓలు, ప్రధానోపా ధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హాజరై పలు అంశాలను చర్చించి ఆమోదించారు. కార్యక్ర మంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ విద్యా పరిరక్షణ వేదిక నిర్వా హకుడు డి. రాములు, వివిధ ఉపాధ్యాయ, విద్యా సంఘాల నిర్వాహకులు వెంకటరామిరెడ్డి, ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, నర్సింహ్మా పాల్గొ న్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నల్లగొండ సిటీ, అక్టోబర్ 25 : కనగల్ మండలం దోరేపల్లి, శాబ్దుల్లాపూర్, రేగట్టె గ్రామాల్లో ఐకేపీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఏపీఎం నరహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశిం చారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు విజయలక్ష్మి, సంఘబంధం సభ్యులు పాల్గొన్నారు.

# నల్లగొండను సుందరంగా తీర్చి దిద్దుతున్న

- **నాలుగేండ్లకోసారి వచ్చి అభివృద్ధి చేస్తాననే వారి మాటలు నమ్మొద్దు**
- **20 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారో ప్రజలు ఆలోచించాలి**
- **ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



జిల్లా కేంద్రంలోని 12వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న నల్లగొండలో తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా కృషి చేస్తున్నానని, హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసి నల్లగొండను సుంద రంగా తీర్చి దిద్దేందుకు తనకు మరోసారి అవ కాశం ఇవ్వాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని 12, 37, 39 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. నల్లగొండను రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. పట్టణంలోని వార్డుల్లో చేసే అభి వృద్ధి కార్యక్రమాలతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రూ.1,450 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఇదే అభివృద్ధి కొనసాగా లంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించా లని కోరారు. గత ఎన్నికల్లో మార్పుకోసం తనకు అవకాశం ఇవ్వాలని కోరగా ప్రజలు నమ్మకంతో గెలిపించారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం నల్ల గొండను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని, అవి పూర్తిస్థాయిలో అమలు కావాలంటే రాష్ట్రంలో మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టినట్లుగా ఈ సారి అధికారంలోకి రాగానే మార్చి నుంచే ఆసరా పింఛన్ల పెంపుతో పాటు తెల్లకార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే తాను కోరుకున్నానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో సాయం చేసినట్లు చెప్పారు. తనకు ఎలాంటి వ్యాపకాలు లేవని, తన ధ్యాస మొత్తం నల్లగొండ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షమమే ధ్యేయం అన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరో సారి అధికారంలోకి వస్తే రైతుబంధు సాయం రూ.16వేలు, అర్హులైన మహిళలకు రూ.3వేల భృతి, గ్యాస్ సిలిండర్ రూ.400కు ఇవ్వడంతో పాటు బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల బీమా కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారం టీలు అమలుకు సాధ్యం కానివన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

### వాడ వాడలా బ్రహ్మరథం

సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధికి సంబంధిం చిన కరపత్రాలను ప్రజలకు అందిస్తూ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆయా కాలనీల్లో ప్రజలు స్వాగతం పలికి, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. డప్పుల చప్పుళ్లతో ఆయా కాలనీల్లో ప్రచారం కొనసాగింది. బుధ వారం మూడు వార్డుల్లో ప్రచారం చేయగా మహి ళలు హారతులతో స్వాగతం పలికి, తిలకం దిద్ది మరోసారి మీకే ఓటు వేస్తామని చెప్పారు.

### ఎన్నికల ప్రచారం కోసం రూ.5వేలు

పాత బస్తీ నుంచి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా అదే వార్డుకు చెందిన శ్రీనివాసచారి ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం రూ.5వేలు అందించి తమ అభిమానాన్ని చాటారు. మీరు మరోసారి గెలిచి నల్లగొండను అన్ని రంగాల్లో అభి వృద్ధి చేయాలని, అందుకే ప్రచారంలో భాగస్వా ములయ్యేందుకే తాను డబ్బులు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, మాలె శరణ్యారెడ్డి, యామ దయాకర్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహిస్తున్న పట్టణ ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిప్పర్తి, అక్టోబర్ 25 : మండలంలోని మామిడాల స్టేజీ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. తిప్పర్తి పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామానికి చెందిన బోయ రాజు(34) మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పని చేస్తు న్నాడు. దసరా పండుగకు తన అత్తగారి ఊరైన నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి భార్యతో వచ్చాడు. విధులకు హాజరయ్యేందుకు మంగళవారం రాత్రి మిర్యాలగూడకు బైక్‌పై బయల్దేరాడు. మామి డాల స్టేజీ వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న బొలేరో వాహనాన్ని వెనుక నుంచి ఢీకొ ట్టాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని స్థాని కులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి తండ్రి భిక్షం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగయ్య తెలిపారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- **డీఎస్పీ వెంకటగిరి**



మిర్యాలగూడలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మిర్యాలగూడ, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు వారిలో ధైర్యాన్ని నింపేలా సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. బుధవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బంగారుగడ్డ, సీతారాం పురం, గీతామందిర్, ఎన్ఎస్పీ క్యాంపు పరిధిలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సుతో కవాతు నిర్వహిం చారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ప్రజలను భయభ్రాంతు లకు గురిచేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు నరసింహారావు, రాఘవేందర్, సత్యనారా యణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### దేవరకొండలో..

దేవరకొండరూరల్ : మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తాటికోల్, కొమ్మేపల్లి, పద్మట్‌పల్లి, కమ లాపూర్ గ్రామాల్లో బుధవారం డీఎస్పీ గిరిబాబు నేతృత్వంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ నాగ భూషణం, ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొ న్నారు.